ఉచిత కంటి వైద్య శిబిరం

మెహిదీపట్నం, ఏప్రిల్ 18 : గోల్కొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఆక్సెస్ ఫౌండేషన్‌తో కలిసి ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్‌స్టాఫ్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం అవసరమైన వారికి కళ్లద్దాలు ఇచ్చారు. అవసరమైన వారికి క్యాటరాక్టు ఆపరేషన్లు కూడా చేశారు. ఆక్సెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్లద్దాలను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

అంతడుపుల వేణుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు

వేణును సత్కరిస్తున్న ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నారెడ్డి తదితరులు

అబిడ్స్, ఏప్రిల్ 18: విద్యుత్ శాఖ ఉద్యోగిగా వినియోగదారులకు అత్యున్నతమైన సేవలను అందిస్తూ ప్రజల ఆధరాభిమానాలను చూరగొన్న అంతడుపుల వేణుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డును బహూకరించారు రవీంద్ర భారతిలో జరిగిన ఈ కార్యక్రమంలోప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నారెడ్డి, సముద్రాల వేణుగోపాలాచారి, ప్రముఖ ఉపన్యాసకులు దైవజ్ఞ శర్మ , నవకళ వేదిక అధ్యక్షులు మల్లికార్జున రావు, ఇతర సభ్యులు పాల్గొని వేణును సత్కరించి అవార్డును బహూకరించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ సంస్థ 1104 కార్మిక సంఘానికి అధ్యక్షులుగా ఉంటూ గత 20 సంవత్సరాలుగా విద్యుత్ కార్మికుల సంక్షేమానికి వేణు అహర్నిశలు కృషి చేస్తున్నారని వక్తలు కొనియాడారు. అదే విధంగా రాజ్యాంగ విలువలకు అనుగుణంగా సమాజములో ప్రజల సమానత్వము కోసం, మానవతా ప్రమాణాల కోసం పాటుపడుతున్నాడని ఈ సందర్భంగా ప్రశంసించారు.

కాచిగూడ ఏసీపీగా బాలగంగిరెడ్డి

కాచిగూడ, ఏప్రిల్ 18: నగరంలోని సౌత్ జోన్ స్పెషల్ బ్రాంచి లో ఏసీపీగా పనిచేస్తున్న 1998 బ్యాచ్ కు చెందిన ఏ.బాలగంగిరెడ్డి కాచిగూడ ఏసీపీగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సౌత్ జోన్ స్పెషల్ బ్రాంచి లో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న బాల గంగిరెడ్డిని కాచిగూడ ఏసీపీగా బదిలీ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన కాచిగూడ ఏసీపీ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాచిగూడ డివిజన్ లోని కాచిగూడ, అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న నాగేందర్ బాబ్జి తదితరులు

కాచిగూడ, ఏప్రిల్ 18 : తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే బీఆర్ఎస్ పార్టీ 100 సీట్లు పైగా గెలుచుకుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి అన్నారు. శుక్రవారం చెప్పల్ బజార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బబ్లూ సింగ్, మహేశ్ కుమార్, విష్ణు తో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కేసి ధనార్జనే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

చైత్ర చంద్రిక అభినయ వర్క్‌షాప్ ప్రారంభం

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 18: నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో సుల్తాన్‌బజార్‌లో గల శ్రీ కృష్ణ దేవరాయ భాషా నిలయం ప్రాంగణంలో గల ఆడిటోరియంలో మూడు రోజుల పాటు జరగనున్న చైత్ర చంద్రిక అభినవ వర్క్ షాప్ శుక్రవారం ప్రారంభమైంది. రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉప సంచాలకులు జీ. వసుంధర, ప్రత్యేత నర్తకి స్వప్న సుందరి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అరుదైన సాహిత్యాన్ని అభినయంతో సమన్వయం చేస్తూ యువ నృత్య కళాకారులు నేర్చుకోవడం తమకు లభించిన అపూర్వ అవకాశంగా భావించాలని వసుంధర అన్నారు. నృత్య సాహిత్యంశాలకు అనుగుణంగా అభినయించడం ముఖ్యమైన ప్రక్రియ అని నృత్య గురువు స్వప్న సుందరి అన్నారు. నిరంతర కృషి, సాధనతో గొప్ప కళాకారులుగా రాణిస్తారని ఆమె అన్నారు. నృత్య గురువులు నిష్మల సుధామాల, డాక్టర్ ఇందిర హేమ, మధుమతి కులకర్ణి, మాధవి మాల, ఎం. లక్ష్మీ మానస, నవ్య నాటక సమితి అధ్యక్షులు వెమరాజు విజయ కుమార్, బాలాజీ శర్మ, కన్నారావు పాల్గొన్నారు.

వర్క్ షాప్‌ను ప్రారంభించిన రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ ఉప సంచాలకులు వసుంధర

ఘనంగా గుడ్ ఫ్రైడే ప్రార్థనలు..

మాసాబ్‌ట్యాంక్ రాక్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

ఆబిడ్స్, ఏప్రిల్ 18: మాసాబ్ ట్యాంక్ రాక్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రార్థనలు ఘనంగా జరుపుకున్నారు. పాస్టర్ రెవరెండ్ దీవెన్ కుమార్ అధ్వర్యంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఏసు క్రీస్తు ను భక్తి శ్రద్ధలతో ధ్యానించారు. పాస్టర్ రాజేశ్ అధ్వర్యంలో మ్యూజిక్ డైరెక్టర్ ఎలియా, క్వాయర్ బృందం ప్రత్యేక పాటలతో స్తుతి ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ పాస్టర్ విజయ దీవెన్, అసోసియేట్ పాస్టర్లు సాల్మన్ రాజ్, భాస్కర్ రావు, బర్నార్డ్, ప్రతినిధులు పాల్గొని సిలువలో యేసు క్రీస్తు చూపిన ప్రేమను 7 మాటల ద్వారా వివరించారు.

షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన పరుపులు

షార్ట్ సర్క్యూట్ తో విలువైన పరుపులు దగ్ధం

కాచిగూడ, ఏప్రిల్ 18: షార్ట్ సర్క్యూట్ తో ఓ పరుపుల షాపులో రూ.30 వేల విలువైన పరుపులు దగ్ధమైన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కాచిగూడ ఇన్ స్పెక్టర్ తల్లోజు జోత్స్న వివరాల ప్రకారం తిలక్ నగర్ లోని డైమండ్ బెడ్ షాపులో శుక్రవారం షార్ట్ సర్క్యూట్ తో మంటలు, దట్టమైన పొగలు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. షార్ట్ సర్క్యూట్తో ఘట్టమైన పగులు వచ్చి షాపులో ఉన్న విలువైన పరుపులు బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న కాచిగూడ పోలీసులు ప్రభాకర్ రెడ్డి తదితరులు ఫైర్ ఇంజిన్ రాకముందే మంటలను ఆర్పివేశారు. యజమాని ఇమ్రాన్ కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫైర్ ఇంజిన్‌కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను పూర్తిగా అదుపులో తీసుకొచ్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కు సన్మానం

అన్ని రంగాల్లో వెనుకబడిన విశ్వబ్రాహ్మణులను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదరించి రెండు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వడం చారిత్రాత్మకమని విశ్వబ్రాహ్మణ ఆత్మగౌర భవనం ట్రస్ట్ సభ్యుడు వి.దాన కర్ణాచారి అన్నారు. బీఆర్‌టీయూ అధ్యక్షుడు రాంబాబుయాదవ్, ఉపాధ్యక్షుడు వి.దాన కర్ణచారి ఆధ్వర్యంలో ఇటీవల ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన దాసోజు శ్రవణ్‌ను శుక్రవారం కలిసి అభినందించి, సన్మానించారు.

– కాచిగూడ, ఏప్రిల్ 18

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన

నృత్య కళాకారిణులతో వక్తలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ తదితరులు

రవీంద్రభారతి, ఏప్రిల్ 18 : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, జైజవాన్, జైకిసాన్, జైకళాకార్ ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా టాలెంటెడ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డుల బహూకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ హీరో, దర్శక నిర్మాత రామసత్యనారాయణ, జైజవాన్, జైకిసాన్, జైకళాకార్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ కె.వి. రమణారావు తదితరులు విచ్చేసి వక్తలకు టాలెంటెడ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డులను బహూకరించి, పలువురి చిన్నారుల చేత కూచిపూడి, భరతనాట్యం నృత్యాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పలువురికి అవార్డులతో పాటు శాస్త్రీయ లలిత కళల నృత్యాన్ని చిన్నారుల చేత ప్రదర్శింపజేయడం ఎంతో అభినందనీయమన్నారు. అంతరించి పోతున్న శాస్త్రీయ కళలను నాట్యగురువులు పరిరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పడాల కల్యాణి, విద్యాల సంజయ్ కుమార్, మమతా, ప్రియ, కొండపల్లి నవ్య, సాయిలక్ష్మి, అనిత కిరణ్ పాల్గొన్నారు.

సంస్కృతి మనకు మార్గదర్శి

హెరిటేజ్ వాక్‌ను ప్రారంభిస్తున్న ట్రస్ట్ చైర్మెన్ వేదకుమార్

చార్మినార్, ఏప్రిల్ 18: పురాతన సంస్కృతి సౌరబాలు రేపటి భావితరాలకు అందించే కానుకలని దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మెన్ వేద కుమార్ తెలిపారు. ప్రపంచ హెరిటేజ్ డే ను పురస్కరించుకుని గురువారం చార్మినార్ వద్ద నిర్వహించిన హెరిటేజ్ వాక్‌ను అయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పురాతన కట్టడాలు చారిత్రక ఆనవాలన్నారు. వాటిని భవితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. చారిత్రక కట్టడాలు చుట్టూ 100 మీటర్ల వరకు నిర్మాణాలు చేపట్టవద్దనే నిబంధనలు ఉన్నా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. చార్మినార్ సమీపంలోని లాడ్ బజార్, చార్ కమాన్, సర్దార్ మహల్ కట్టడాల చుట్టూ అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని అన్నారు. చార్మినార్ వద్ద మొదలైన హెరిటేజ్ వాక్ చౌమహల్ ప్యాలేస్ వరకు కొనసాగింది.

మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

నెలసరిపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శుభాంగిన

కాచిగూడ, ఏప్రిల్ 18: మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జెయింట్ డైరెక్టర్ ఎన్.ఐ.పి.హెచ్.టి.ఆర్(ముంబై)డాక్టర్ శుభాంగిన అన్నారు. కాచిగూడ మోతిలాల్ నెహ్రూ నగర్ లోని కమ్యూనిటీ హాల్‌లో డి ఈఎంఓ వసంతరావు ఆధ్వర్యంలో 18-45 వయసుగల మహిళలకు నెలసరి పరిశుభ్రత అనే అంశంపై మహిళలకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ శుభాంగిన హాజరై మహిళలు శుభ్రత పాటించినప్పుడే ఋతుస్రవానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని పేర్కొన్నారు. మహిళలు పని ఒత్తిడికి లోను కాకుండా ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్, రెడ్డి,సాల్మన్, రాజేశ్వరి, రాధ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

చెరుకు ప్రభాదేవికి డాక్టరేట్

సికింద్రాబాద్, ఏప్రిల్ 18: ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ నుంచి ఐటీ విభాగంలో చెరుకు ప్రభాదేవికి డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ప్రొఫెసర్ వీబీ నరసింహ పర్యవేక్షణలో 'ఐడెంటిటీ అండ్ యాక్సెస్ మేనేజ్‌మెంట్ ఇన్ పబ్లిక్ క్లౌడ్ ప్రేమ్ వర్క్స్' అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ గెజిట్ ద్వారా ప్రభాదేవికి డాక్టరేట్ ప్రకటించారు. చిన్ననాటి నుంచే చదువులో చురుకుగా ఉండే ప్రభాదేవి తన లక్ష్యాన్ని పూర్తి చేశారు. సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలం, తాటిపాముల గ్రామానికి చెందిన ప్రభాదేవిది వ్యవసాయ కుటుంబం. తండ్రి చెరుకు సోమయ్య ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ డైరెక్టర్. తల్లి కలమ్మ గృహిణి. ఓయూ నుంచి డాక్టరేట్ సాధించడం పట్ల అధ్యాపకులు భర్త దాసరి నారాయణ, సోదరుడు చెరుకు యాకస్వామి, మిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రాచీన వారసత్వాన్ని రాబోయే తరాలకు అందించడానికి కృషి

కాచిగూడ రైల్వే స్టేషన్ మ్యూజియాన్ని సందర్శించిన స్కూలు విద్యార్థులతో కాచిగూడ రైల్వే స్టేషన్ డైరెక్టర్ బాలాజీ

కాచిగూడ, ఏప్రిల్ 18: ప్రాచీన వారసత్వాన్ని రాబోయే తరాలకు అందించడానికి రైల్వే సంస్థ కృషి చేస్తుందని కాచిగూడ రైల్వే స్టేషన్ డైరెక్టర్ బాలాజీ అన్నారు. కాచిగూడ రైల్వే స్టేషన్ లోని మ్యూజియంలో శుక్రవారం ప్రపంచ వారసత్వ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ రోజు రైల్వే మ్యూజియాన్ని సందర్శించడానికి ఉచిత ప్రవేశ కావడంతో నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులు సందర్శించి అందులో ఏర్పాటు చేసిన స్టీమ్ ఇంజిన్లు, చుకు చుకు రైలు ప్రయాణం క్రీక్ ఇంజిన్లతో సూపర్ ఫాస్ట్ వేగాన్ని అందుకున్న పరిజ్ఞానాన్ని తెలిపే ఇంజిన్లు, ఆనాటి టైపు రైటర్లు, టెలిఫోన్లు, పాతకాలపు కమ్యూనికేషన్ పరికరాలను రైల్వే స్టేషన్ డైరెక్టర్ బాలాజీ విద్యార్థులకు వివరించారు. 1916 సంవత్సరంలో కాచిగూడ రైల్వే స్టేషన్ ను ప్రారంభించిన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఫొటో, నిజాం సర్కార్ రూపొందించిన పలు పరికరాలు పాత సిగ్నల్స్ ఫొటోలను విద్యార్థులు తిలకించారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

అంబర్ పేట, ఏప్రిల్ 18 : కంరెంటు లైన్లలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని ఏడీఈ తెలిపారు.

ఉదయం 9 నుంచి ఉదయం 10 గంటల వరకు

బాపు నగర్, ఓవైసీ నగర్, నెక్లెస్ హోటల్, ఆకాశ్ నగర్‌లో కొంత భాగం విద్యుత్ సరఫరా ఉండదు.

ఉదయం 10-30 నుంచి 11గంటల వరకు..

చిక్కడ పల్లి, వేంకటేశ్వరస్వామి ఆలయం, బాగ్‌లింగం పల్లిలో కొంత భాగం, శివం, శారదానగర్, సాయిబాబానగర్, ఈ-సేవా, బాగ్‌అంబర్‌పేట్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదు.

మధ్యాహ్నం 3.00 నుంచి 4.00గంటల వరకు..

రాంనగర్ గుండు, అడిక్‌మెట్, విద్యానగర్ ప్రాంతాలు.

సాయంత్రం 4 నుంచి 4-30 గంటల వరకు..

రిసాల, అంబేద్కర్‌నగర్, హరినగర్, అచ్చయ్య నగర్ ప్రాంతాలలో కరెంటు ఉండదు.

సాయంత్రం 4-30 నుంచి 5 గంటల వరకు..

శివాలయం, రాజా డీలక్స్, రేస్ కోర్సు, చర్చి గల్లి, ఎన్.బి.కె ఎస్టేట్ పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదు.

మెహిదీపట్నం పరిధిలో..

ఉదయం 9:30 నుంచి 10 గంటల వరకు..

మోతీ మహల్,సాదత్ నగర్,హిరాఖానా ప్రాంతాలు.

ఉదయం 10 నుంచి 10 .30గంటల వరకు..

సక్కుబాయి కాలనీ, షేక్ పెట్, ఓయూ కాలనీ.

ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు ..

సప్తగిరి కాలనీ, ఖాదర్బాగ్,రాక్ హిల్స్ కాలనీ, బాహదూర్ జంగ్ కాలనీ, సర్దార్బాద్, జ్యోతి నగర్ ప్రాంతాలు.

అకస్మాత్తుగా కురిసిన వర్షం.. కూలిన చెట్లు

ఎల్‌బీ స్టేడియం వద్ద కూలిన చెట్టు కొమ్మలను తొలగిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది

అబిడ్స్, ఏప్రిల్ 18 : అకస్మాత్తుగా గాలి దుమారంతో కురిసిన వర్షానికి పలు ప్రాంతాలలో చెట్లు కూలడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మొజాంజాహి మార్కెట్‌లో భవన నిర్మాణానికి చెందిన క్రేన్ కూలి పోయింది. అదృష్టవశాత్తు ఎలాంటి నష్టం జరగక పోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

లంగర్ హౌస్‌లో ..

మెహిదీపట్నం: కార్వాన్ నియోజకవర్గం లంగర్ హౌస్ డివిజన్ బాపునగర్లో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి ఓ చెట్టు, విద్యుత్ స్తంభం కూలాయి. అదృష్టవశాత్తు ఎవరికి ఏమీ కాలేదు. వెంటనే స్థానికులు జీహెచ్ఎంసీ విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు. చాలాసేపటి వరకు అధికారులు స్పందించలేదని స్థానికులు వాపోయారు.

చార్మినార్ : నగరంలో కురిసిన భారీ వర్షానికి మదీనా క్రాస్ రోడ్డులో ఓ వృక్షం నేలకొరిగింది. శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం జానజీవనాన్ని ఆటలాకుతలం చేసింది. సాయంత్రం ఒక్కసారిగా కురిసిన ఆకస్మిక వర్షానికి చిరు వ్యాపారాలు తల్లడిల్లిపోయారు .

బషీర్‌బాగ్ పోలీస్ కంట్రోల్‌రూం ప్రధాన రహదారిలో..

తెలుగు యూనివర్సిటీ ప్రధాన రహదారిలో కూలిన వృక్షం

నకిలీ ఇంజిన్ ఆయిల్ పట్టివేత

- రూ. 3 లక్షల విలువైన నకిలీ ఇంజిన్ ఆయిల్ సీజ్

టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్న వ్యక్తి ఖయ్యుమ్

స్వాధీనం చేసుకున్న నకిలీ ఇంజిన్ ఆయిల్ డబ్బాలు

చార్మినార్, ఏప్రిల్ 18: వాహనదారులు జాగ్రత్త పడాల్సిన అవసరం వచ్చింది. ఎక్కడితే అక్కడ ఇంజిన్ ఆయిల్ మార్పించుకుంటున్నారో తస్మాత్ జాగ్రత్త ఏమరపాటుగా ఉంటే ప్రాణంగా భావించే మీ వాహనం తుక్కుకు ఇచ్చినట్లే. సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. బేగం బజార్ ఫీల్ ఖానా ప్రాంతానికి చెందిన షేక్ ఖయ్యుమ్ (32)గతంలో టెంపో, ఆటో వాహనాల మెకానిక్ గ పనిచేసేవాడు. అక్కడ వచ్చే జీతం ఖయ్యుమ్ కు సంతృప్తి ఇవ్వలేదు. ఒక్కసారిగా అధిక మొత్తలను సంపాదించాలని ప్లాన్ వేసుకున్నాడు. వెంటనే అమలు చేయాలనుకుని మీర్ చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నూర్ ఖాన్‌బజార్ గోడౌన్ అద్దెకు తీసుకున్నాడు. అక్కడికి భారీగా బ్యారేళ్లను దిగుమతి చేసుకుని, వాటిలోని ఆయిల్‌ను నింపి మార్కెట్ లో పేరేంనికగన్న కంపెనీ లేబుల్స్ అంటించి లీటర్ బాటిలలో ప్యాక్ చేసి మార్కెట్లో భారీగా అమ్మకాలు సాగిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నాడు. నిందితుని వ్యవహారం పై సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు మీర్ చౌక్ పోలీసులతో కలి సి దాడులు నిర్వహించారు. ఈ దా డుల సందర్భంగా గోడౌన్ లో అమ్మకాలకు సిద్ధంగా ఉన్న రూ. 3 లక్ష ల విలువైన నకిలీ ఇంజిన్ ఆయిల్ ను స్వాధీనం చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం నిందితున్ని మీర్ చౌక్ పోలీసులకు అప్పగించామని తెలిపారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client **MOHAMMED MU TAKULLA KHAN,** S/o. Rahmatulla Khan, Wo. Hyderabad has Lost his Original Link Document i.e., Regd. Sale Deed bearing Document No. 1727 of 2006, Dated 20-04-2006, Registered in Book No. 1 in the Office of Sub-Registrar-1, RO, Hyderabad in respect of portion of all that House bearing Municipal No. 8-1-41/J/6, located on an area about 124 Sq.Yards, situated Shaikpet Village, Hyderabad stands in the name of my Client's vendors in title namely (1) Mohammed Abdul Hameed, S/o. Late Mohammed Suleman, (2) Shaik Afzal, S/o. Late Shaik Chand. My client made his possible efforts to trace out the same. So, if any person(s) found the said Original Link Document may contact the undersigned and he will be rewarded suitably.

I.NAGENDER RAO,
Advocate (TS/259/1995),
Flat No. 104, 1st Floor,
Om Chaitanya Samrudhi Apts.,
Sangam Road, Langer House,
Hyderabad-500 008, TS,
Mobile # 9949001407 & 8686362786.